بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 12.01.2018 (Telugu)**

**అనుచరులను చూడండి, వాస్తవానికి అనుచరుల ఉదాహరణలు సమస్త సందేశహరుల వలె గలవు, మేకల వలె వారు తమ ప్రాణాలు సమర్పించిరి, అనుచరుల పక్షము విచిత్రముగా యుండెను, ఆదర్శవంతమైన, అనుసరించదగ్గ పక్షమది, వారి హృదయములు నమ్మకముతో నిండియుండెను, వారిని ఏ వ్యాపారము, క్రయ విక్రయాలు అల్లాహ్ జపము నుండి మైమరిపించవని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపెను, వారు అనూహ్య మార్పులు కల్పించుకొనిరి - అల్లాహ్‌తో రాజీ పడిన గౌరవనీయ అనుచరులు అల్లాహ్ తఆలాతో ఎటువంటి నిజమైన, ప్రేమపూర్వక సంబంధము ఏర్పచుకొనిరనగా అల్లాహ్ జపమును మరచిపోవుట లేదా ఏదైనా త్యాగము చేయుటకు వెనుకాడెదరనే ప్రశ్నే ఉత్పన్నము కాదు**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.01.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి పవిత్ర శక్తి ప్రపంచములోని మరే ఇతర ప్రవక్తకు లభించలేదనే నా ధర్మము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆకర్షణ శక్తి అద్భుతమగుటయే ఇస్లాం ప్రగతికి రహస్యము. వారి ప్రవచనములలో ఎటువంటి ప్రభావముండెననగా వినేవారు సత్వరమే ముగ్ధులయ్యేవారు. వారు ఆకర్షించినవారిని పవిత్రులుగా మార్చిరి.

తమ అనుచరులలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి మార్పులు కల్పించారో తెలుపుచు వారిట్లనిరి. అనుచరులను చూచినచో వారిలో అబద్ధమాడువారెవరు కనిపించరు. అరబ్ దేశ ఆరంభ స్థితిని గమనించినచో వారు పాతాళములో పడియుండిరని కనిపించును. విగ్రాహారధనలో నిమగ్నమైయుండిరి. అనాథల ధనము ఆరగించుటలో, నిర్భయంగా, నిరాటంకంగా అన్ని రకాల పాపములను చేసేవారు. బందిపోటు దొంగల వలె జీవితము గడిపేవారు. సంక్షిప్తముగా శరీరము మొత్తం మలినములో మునిగిపోయెను. కాని వారిలో వారు సల్లం ఎటువంటి విప్లవము సృష్టించిరనగా ఇతర జాతులలో అది కనిపించదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మహిమ ఎంత గొప్పదనగా ప్రపంచమునకు కనువిప్పు కలిగించేందుకు ఇది సరిపోవును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఒక్కరిని చక్కదిద్దుట ఎంతో కష్టమగును. కాని ఇక్కడ ఒక జాతి సిద్ధము చేయబడెను. వారు తమ విశ్వాసము, వినయ ఉదాహరణను ఎట్లు చూపారనగా గొర్రెలు, మేకల వలె సత్యము కొరకు ప్రాణాలర్పించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, మార్గదర్శనము, ప్రభావిత ఉపదేశము వలన వారు ఆధ్యాత్మికులైరి. పవిత్ర గుణములు వారిలో ఏర్పడినవి. మనము ఇస్లాం ఈ ఆదర్శమును ప్రపంచమునకు చూపిస్తాము. ఈ ఇస్లాం, మార్గదవర్శనము వల్లనే భవిష్యవాణి రూపంలో అల్లాహ్ తఆలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు "ముహమ్మద్" అని పెట్టెను. తద్వారా ప్రపంచములో వారు ప్రశంసించబడిరి. ఎందుకనగా వారు ప్రపంచమును శాంతి, సంధి, సద్గుణములు, పుణ్యముతో పూరించిరి.

అనుచరుల మహా గొప్ప స్థాయి, వారిలో ఏర్పడిన అసాధారణ మార్పుల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. అనుచరులను చూడండి, వాస్తవానికి అనుచరుల ఉదాహరణలు

సమస్త సందేశహరుల వలె గలవు. అల్లాహ్‌కు ఆచరణే ఇష్టమున్నది. మేకల వలె వారు తమ ప్రాణాలు సమర్పించిరి. ఆదమ్ అలైహిస్సలాం నుండి కొనసాగుచున్న ప్రవక్తృత్వ వైభవము వలె వారి సామెత గలదు. కాని ఇది అర్థమయ్యేది కాదు. కాని సత్యము, విశ్వసనీయత ఇట్లుండునని అనుచరులు మెరిపించి చూపిరి. వారేవిధమైన కష్టముల జీవితము గడిపారో దాని ఉదాహరణ కూడ ఎక్కడా లభించదు. అనుచరుల పక్షము విచిత్రముగా యుండెను, ఆదర్శవంతమైన, అనుసరించదగ్గ పక్షమది, వారి హృదయములు నమ్మకముతో నిండియుండెను. నమ్మకము ఏర్పడిన తరువాత క్రమ క్రమంగా ధనము త్యాగము చేయుటకు మనసు కోరును. నమ్మకము పెరిగిన తరువాత అతడు అల్లాహ్ కొరకు ప్రాణమిచ్చుటకు సిద్ధమగును.

అనుచరుల గొప్పదనమును తెలుపుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. لَا تُلۡهِيۡهِمۡ تِجَارَةٌ وَّلَا بَيۡعٌ عَنۡ ذِكۡرِ اللّٰهِ (అన్నూర్:38) అనగా వారిని ఏ వ్యాపారము, క్రయ విక్రయాలు అల్లాహ్ జపము నుండి మైమరిపించవని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపెను. దీనిని వివరించుచు వారిట్లనిరి. వారు గొప్ప గొప్ప మార్పులు ఏర్పరచుకున్నరనుటకు ఈ ఒక్క సూక్తియే సరిపోవును. సంచారకులు, అపై ఇంత ధైర్యము, సాహసము! ఆశ్చర్యం కలుగును. అల్లాహ్ జపము నుండి వారిని వ్యాపారము లేదా క్రయ విక్రయాలు ఆపలేవు. అనగా దైవ ప్రేమలో ఎంతగా నిష్ణాతులైనారనగా ప్రపంచ పనులలో ఎంత ఎక్కువ నిమగ్నమైనా వారి స్థితిలో ఆటంకము ఏర్పడదు. అల్లాహ్‌తో రాజీ పడిన గౌరవనీయ అనుచరులు అల్లాహ్ తఆలాతో ఎటువంటి నిజమైన, ప్రేమపూర్వక సంబంధము ఏర్పచుకొనిరనగా అల్లాహ్ జపమును మరచిపోవుట లేదా ఏదైనా త్యాగము చేయుటకు వెనుకాడెదరనే ప్రశ్నే ఉత్పన్నము కాదు. అనుచరుల చాలా ఉదాహరణలు గలవు.

హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అల్ అర్త్ గురించి ఇట్లు కథనము గలదు. వారి మరణ సమయము సమీపించినప్పుడు తమ కఫన్ (ప్రేత వస్త్రము) ను చూడడానికి తెప్పించుకొనిరి. అదెంతో మంచి వస్త్రముతో చేయబడిన కఫన్ అయినందున తమ చిరంజీవులతో ఇట్లనిరి. ఇంత మంచి వ్రస్తములో నన్ను సమాధి చేస్తారా అని మరల ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ హంజను సమాధి చేయుటకు ఒక్క వస్త్రము మాత్రమే అందుబాటులో వుండెను. అది కూడ ఎంత చిన్నగా వుండెననగా కాళ్లు కప్పినచో తల బయట పడేది, తల మూసినచో కాళ్ళు బయటపడేవి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారము కాళ్ళు గడ్డితో కప్పివేయబడెను. అనంతరం అతి భక్తితో ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో నా వద్ద ఒక్క దీనార్ లేదా ఒక్క దిర్హమ్ కూడ లేకుండెను. నేడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభముతో, అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో, ఆయా త్యాగములను ఆమోదించినందున అల్లాహ్ తఆలానెంత ధనము ఇచ్చాడనగా నా గృహములోని ఒక మూలకు పడి వున్న పెట్టెలో కూడ 40 వేల దీనార్లు పడివున్నాయి. అల్లాహ్ తఆలా నాకెంత ఇచ్చాడనగా మా సత్కర్మల ఫలితము ఈ లోకములోనే ఇచ్చి, పరలోకములోని ఫలితము నాకివ్వబడదేమోననే భయము నాకు కలుగుచున్నది. ఈ ప్రాపంచిక ధనము, సామాగ్రితో మేము లబ్ధి పొందుచున్నట్లు మా కంటే ముందు గతించినవారు లబ్ధి పొందలేదు.

మరో అనుచరులు మఆజ్ బిన్ జబల్ వుండిరి. వారు తహజ్జుద్ చదివేవారని, సుదీర్ఘ ప్రార్థన చేసేవారని వారి గురించి ఒక కథనములో గలదు. వారి తహజ్జుద్ ప్రార్థన గురించి వారి సమీపులు ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా ఆస్థానములో వారిట్లు వేడుకునేవారు. ఓ నా అల్లాహ్! ఇప్పుడు అందరు నిద్రించుచున్నారు. కండ్లు నిద్రించుచున్నవి. ఓ అల్లాహ్! నీవు సంపూర్ణ జీవనుడవు, స్వయంభువు, సర్వ స్థితి కారుణుడవు. నీతో నేను స్వర్గమును ఆశించుచున్నాను. కాని ఇందులో అనగా సత్కర్మలు చేయుటలో నేను సోమరుడను. అగ్ని నుండి దూరము పారిపోవుటలో బలహీనున్ని, అశక్తుడును. నకరాగ్ని నుండి దూరముండుటకు పుణ్యములు చేయాలని నాకు తెలుసు. కాని దాని నుండి మోక్షము పొందుటలో నేను చాలా బలహీనున్ని. ఓ అల్లాహ్! నీవు తన వద్ద నుండి నాకు మార్గదర్శనము ప్రసాదించుము.

ఆయా అనుచరులలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి ఒక విప్లవము సృష్టించినందున ఈ ప్రేమానురాగ సంఘటనలు సంభవించినవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ తఆలా కొరకు అపురూపమైన ప్రేమ వుండెను.

ఉహద్ యుద్ధము సమయమున హజ్రత్ తల్హా తమ హస్తమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ముఖమునకు అడ్డు పెట్టి బాణము తగలకుండా అభిమానము చాటుకున్న కథనము గలదు. అక్కడ హజ్రత్ షమాస్ కూడ చాలా గొప్ప పాత్ర పోషించిరి. హజ్రత్ షమాస్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి ప్రతి దాడిని తాను ఎదుర్కొనెను. హజ్రత్ షమాస్ గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. షమాస్‌ను నేను దేనితోనైనా పోల్చదలచినచో అతన్ని ఒక ఢాలుతో పొల్చెదను. ఉహద్ మైదానములో అతడు నా కొరకు ఢాలుగా మారెను. అతడు నా ముందు, వెనుక, కుడి ఎడమ రక్షించుచు తుది శ్వాస వరకు పోరాడెను.

సత్యము పలుకుటలో ఎవరితో భయపడకపోవడమనేది అనుచరుల లక్షణము. హజ్రత్ సయీద్ బిన్ జైద్ గురించి ఒక కథనమిట్లు గలదు. ఒక రోజు కూఫా (నగరములో) అమీర్ ముఆవియా నియమించిన గవర్నర్ జామి మస్జిదులో కూర్చొని వుండిరి. అక్కడ హజ్రత్ సయీద్ కూడ ఉపస్థితులై వుండిరి. గవర్నర్ వారిని ఎంతో సాదరంగా స్వాగతించి తమ ప్రక్కన కూర్చోబెట్టిరి. ఇంతలోనే కూఫాకే చెందిన ఒక వ్యక్తి వచ్చి హజ్రత్ అలీని దూషించడం మొదలు పెట్టెను. హజ్రత్ సయీద్ వెంటనే తీవ్ర కోపానికి గురై ఇట్లనిరి. అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, తల్హా, జుబైర్ బిన్ అవ్వామ్, సాద్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ స్వర్గములో యుందురని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నట్లు నేను విన్నాను. పదవ వ్యక్తి కూడ వున్నాడు. కాని నేనతని పేరు చెప్పను. బలవంతము చేసి అడగగా ఆ పదవ వ్యక్తి నేను సయీద్ బిన్ జైద్ అని చెప్పిరి. వారు మరో హదీసు కూడ తెలిపిరి. అన్నిటికంటే పెద్ద వడ్డీ అనగా నిషేధిత వస్తువు ఒక ముస్లిం గౌరవముపై అక్రమంగా దాడి చేయుటయే. నేడు దీనినే ముస్లిములు మరిచిపోయారు. ముస్లిములు తమ స్వార్థముల కొరకు ముస్లిముల గౌరవముపై దాడి చేయుచున్నట్లు మనము చూడవచ్చును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి అనుచరుడు విభిన్న దృక్పథము కలిగియుండిరి. ఒక సందర్భమున హజ్రత్ ఉమర్ రజి. హజ్రత్ సుహైబ్‌తో ఇట్లనిరి. నీవు తరచుగా ప్రజలకు అన్నదానం చేస్తుంటావు. ఇందులో వృధా అవుతుందోననే ఆందోళన నాకు కలుగుతుంది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము ప్రకారమే నేనీ అన్నదానం చేయుచున్నాని హజ్రత్ సుహైబ్ అనిరి. ప్రజలకు అన్నదానం చేసేవారు, సలాం ఆచారమును పాటించేవారు మీలో ఉత్తములని వారు (సల్లం) అనిరి. నేనీ ఉపదేశమును మంచిగా గుర్తుంచుకున్నాను, పవిత్ర సంపాదనతో తప్ప నేను వినియోగించను. వృధా చేయను. హజ్రత్ ఉమర్ రజి. దృష్టిలో హజ్రత్ సుహైబ్ స్థానమెంతో గొప్పగా వుండెను. తన అంత్యక్రియ ప్రార్థన హజ్రత్ సుహైబ్ చదివించాలని తదుపరి ఖలీఫా ఎన్నికయ్యే వరకు వారే నమాజులు చదివించాలని కూడ హజ్రత్ ఉమర్ (రజి) ఆదేశించి యుండిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రతనిచ్చిన హజ్రత్ జైద్ కుమారులు హజ్రత్ ఉసామా కూడ ఎంతో అదృష్టవంతులై వుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రేమ పట్టా వారికిచ్చియుండిరి. కాని సంస్కరణ, ధర్మము విషయము వచ్చినప్పుడు అక్కడ కేవలం అల్లాహ్ ఆదేశములను మాత్రమే పాటిస్తారు. వ్యక్తిగత ప్రేమ అంతమైపోవును. ఒకసారి యుద్ధములో ఒక సంఘటన ఇట్లు సంభవించెను. ఒక అవిశ్వాసుడు ఉసామాకు ఎదురయ్యెను. అతడు వెంటనే కలిమా చదివెను. మరణము భయముతో అతడు కలిమా చదివానడని వారతనిని హత్య చేసిరి. హజ్రత్ ఉసామా ఇట్లు తెలిపిరి. ఈ సంఘటనను నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినప్పుడు అతడు కలిమా చదివినను నీవతడిని హత్య చేశావా? అని వారు ఎదురు ప్రశ్నించిరి. అతడు తప్పించుకొనుటకు మాత్రమే కలిమా చదివెనని నేను సమాధానమిచ్చితిని. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు అతని హృదయమును చీల్చి చూచితివా, అతను కలిమా షహాదత్ చదివినను నీవతన్ని హతమమార్చితివా? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వాక్యమును ఎన్ని సార్లు పలికినారనగా నేను ఇంతకు ముందు ముస్లిం

కాకుంటే ఎంత బాగుండునని భావించితిని. అలాఇలాహ ఇల్లల్లాహ్ చదివిన వ్యక్తిని భవిష్యత్తులో నేనెన్నడు హతమార్చనని ప్రతిజ్ఞ చేసితినని ఉసామా తెలిపిరి.

నేటికి ముస్లిములు కూడ ఈ విషయములను అర్థము చేసకున్నచో బాంగుడును. ఇస్లాం పేరున ఇతరులపై ఎలాగు హంసకు దిగుచున్నారు. కాని ముస్లిములు పరస్పరం ముస్లిములను హతమార్చుచున్నారు. సీరియా యుద్ధమును చూచినచో అది మొదలైనప్పటి నుండి లక్షలాది మంది అక్కడ హతమార్చబడిరని అంటారు. ముస్లిములను ముస్లిములే హతమార్చిరి. కలిమా చదివేవారే ఇతరులను చంపుచున్నారు. యెమెన్‌లో కలిమా చదివేవారే హత్యకు గురగుచున్నారు. ఇతర రకాల హింసలు జరుగుచున్నవి. పీడించబడుచున్నారు. అనుచరుల ప్రేమ, ప్రవక్త పట్ల నినాదాలు చేయడమే కాక వాటి ప్రకారము ఆచరించే విధముగా ముస్లిములకు అల్లాహ్ తఆలా తెలివి ప్రసాదించుగాక! కాని వీరు ఇస్లాం పేరున తమ కోరికలను తీర్చుకుంటున్నారనేదే వాస్తవం. ఇస్లాం ఓనమాలు కూడ వారికి తెలియవు. తమ అధిక్యత నిరూపించుకొనుటయే వారి ప్రయత్నము. నోటితో అల్లాహ్ తఆలాను జపిస్తారు. కాని మనసులో స్వార్థమే యుండును. ప్రపంచములో నిజమైన నిష్టాపరతను ఏర్పాటు చేయుటకే ఈ కాలములో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ముస్లిములు వారిని స్వీకరించనంత వరకు వారి సంస్కరణ కాలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునిగా చేసి ఈ కాలములో పంపిన మార్గదర్శకున్ని విశ్వసించే అనుగ్రహము లభించినందుకు మనము కృతజ్ఞతలు తెలుపవలెను. అనుచరుల స్థాయి గురించి కూడ వారు మనకు తెలిపిరి. వారిని అనుసరించవలెనని ఉపదేశించిరి. అనుచరుల ఉదాహరణలు ఎట్లుండెనో వారు చెప్పిరి. వారిని మీరు ఆదర్శముగా తీసుకోవలెను. వారిని అనుసరించుటకు ప్రయత్నించవలెను. ఈ విషయమును గుర్తుంచుకొని, వారి (మసీహ్ అలైహిస్సలాం) ఉపదేశములను అర్థము చేసుకొని, వాటిని ఆచరించుటకు ప్రయత్నించినప్పుడే మనము స్వచ్ఛమైన ముస్లిములము కావచ్చును.

వారి ఉపదేశములను పాటించుచు, అతని ప్రవక్తను నిజమైన రీతిలో అనుసరించుచు, ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ అమతుల్ మజీద్ అహ్మద్ గారి సద్గుణములను ప్రస్తావించిరి. వారు 9 జనవరి 2018వ తేదీన మృతి చెందిరి. اناللہ وانا الیہ راجعون۔ నమాజ్ తరువాత హుజూరె అన్వర్ వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.............................................................................

.............................................................................

.............................................................................